క్లుప్తంగా

వై నాట్ 175కి మద్దతుగా పాదయాత్ర



పాణ్యంకు చేరుకున్న పాదయాత్ర

పాణ్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో 175కు 175 స్థానాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మద్దతుగా ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యుడు బసవరాజు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం పాణ్యంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు


మాట్లాడుతున్న ఎంపీడీఓ దస్తగిరి

పాణ్యం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జేజేఎం (జల్‌జీవన్ మిషన్) ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించి సురక్షిత మంచినీరు సరఫరా చేయనున్నట్లు ఎంపీడీఓ దస్తగిరి అన్నారు. శుక్రవారం తొగర్చేడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా కుళాయి కనెక్షన్ పనులు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని శాఖల వారీగా చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి

కల్లూరు: జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాల్లో గృహాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి ఆఖరు నాటికి మండలంలో 215 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారి రమణ, ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, హౌసింగ్ ఏఈ లక్ష్మన్న పాల్గొన్నారు.

బీరప్పదేవాలయం ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ


భూమి పూజ చేస్తున్న డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు

కర్నూలు (న్యూటౌన్): పెద్దపాడు సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ పక్కన బీరప్ప స్వామి దేవాలయ ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి పూర్తి ఖర్చు తామే భరిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీరప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల సుంకన్న, బీల్డర్స్ వెంకటేశ్వర్లు, ధనుంజయ, గుడిసె శివన్న, శ్రీరాములు, ఎంకే రంగస్వామి, నాగన్న, తవుడు శ్రీనివాసులు, తిరుపాలు, పులన్న, ధనుంజయ, హరిదాసు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బీరప్ప, లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం


మొస్లెం సర్కార్ (ఫైల్)

కర్నూలు (అగ్రికల్చర్): స్థానిక ప్రకాష్ నగర్‌కు చెందిన మొస్లెం సర్కార్ (19) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం మల్దార్ జిల్లాకు చెందిన సర్కార్ సంజయ్ ఖాన్ అనే వ్యక్తి తన కుటుంబంతో సహా పదేళ్లుగా కర్నూలులో నివసిస్తున్నాడు. ఈయన ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుమారుడు మొస్లెం సర్కార్ గతనెల 24వ తేదీ ఉదయం 8:20 గంటలకు పాల కోసమని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అన్ని చోట్లా గాలించినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు టూటౌన్ పోలీసులకు లేదా 9564853854 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఊరూరా పెన్షన్ పండుగ

- అవ్వాతాతల ముఖాల్లో వెల్లివిరిసిన సంతోషం

సాక్షి, నెట్‌వర్క్: పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. శుక్రవారం తెల్లవారుజామునే గ్రామ, వార్డు వలంటీర్లు ఇంటింటికి వెళ్లి 16 రకాల పింఛన్లు పంపిణీ చేశారు. పొలాల్లో పనిచేస్తున్న వారికి, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా పింఛన్ నగదు అందజేశారు. పాణ్యం మండలంలో 6,414మంది పింఛన్‌దారులు ఉండగా 4334 మందికి, కల్లూరు మండలంలో 8,371 మందికి గాను 5,916 మందికి, గడివేముల మండలంలో 5822 మందికి గాను 4,047 మందికి తొలిరోజు పింఛన్లు అందించారు. అలాగే కోడుమూరు మండలంలో 9,128 పెన్షన్లు ఉండగా 5,645 మందికి, గూడూరు మండలంలో 5,595 పెన్షన్లు ఉండగా 4,249మందికి, సి.బెళగల్ మండలంలో 7,299 పెన్షన్లు ఉండగా 4,431 మందికి, కర్నూలు మండలంలో 33,841 పెన్షన్లు ఉండగా 26, 336 మందికి పెన్షన్లు అందజేశారు. నాలుగైదు రోజుల్లో వందశాతం పెన్షన్ల పంపిణీ పూర్తవుతుందని ఆయా మండలాల అధికారులు తెలిపారు. కాగా గ్రామ, వార్డు వలంటీర్లు ఉదయమే వచ్చి పింఛన్ మొత్తాన్ని ఇవ్వడంతో అవ్వాతాతల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది.


ఆలమూరులో సిద్దిరెడ్డి లక్ష్మీదేవికి వృద్ధాప్య పంఛన్ అందిస్తున్న వలంటీర్ జానకి


బస్తిపాడులో దివ్యాంగుడు రామక్రిష్ణ నుంచి వేలిముద్రలు తీసుకుంటున్న వలంటీర్ కవిత


లద్దగిరిలో చాకలి రామక్కకు వృద్ధాప్య పింఛన్ ఇచ్చేందుకు ఐరీష్ తీసుకుంటున్న వలంటీర్ బజారి

మరోసారి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి
- మంచాలకట్టలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మంచాలకట్టలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌ను సీఎంగా ఆశీర్వదించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజలను కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి, మేలు చేస్తున్నందుకే తాము ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. మండలంలోని మంచాలకట్ట గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, మేఘనాథరెడ్డి ఘనస్వాగతం పలికారు. తర్వాత ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లుగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా? అర్హులై ఉండి కూడా ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పేదలను కానీ, రాష్ట్ర అభివృద్ధిని కానీ పట్టించుకోలేదన్నారు. సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో రుణమాఫీ పేరుతో రైతులకు, పొదుపు మహిళలకు మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.

వలంటీరు వ్యవస్థతో ఇంటి వద్దకే సేవలు

సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పేదల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు వస్తున్నాయని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. గతంలో ఇలాంటి వ్యవస్థలు లేవన్నారు. సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని వైఎస్ జగన్ తీసుకొచ్చారన్నారు.అంతకు ముందు స్థానిక చెత్తసేకరణ కేంద్రంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బీ చంద్ర శేఖర రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నంద్యాల వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పుల్లయ్య, వైస్ ఎంపీపీ కాలునాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఈలు భాస్కర్, మూర్తి, పవన్, ఈఓపీఆర్‌డీ ఖాలీక్, వైఎస్సార్‌సీపీ నాయకులు శివానందరెడ్డి, ఎల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాము, రవీంద్రారెడ్డి, కత్తి శ్రీధర్, రఘుమాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి


నదిలో చేపపిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, అధికారులు

సి.బెళగల్: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. జిల్లా మత్స్యశాఖ డీడీ శ్యామలతో కలిసి మండలంలోని గుండ్రేవుల గ్రామం వద్ద తుంగభద్ర నది నీటిలో శుక్రవారం చేప పిల్లలను విడుదల చేశారు. నదీతీరంలో వెలసిన బడేసావు ఖాద్రీ దర్గాలకు చేరుకుని ప్రార్థనలు చేశారు. అనంతరం నది తీరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్య సంపద అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంపై మత్స్యకార శాఖ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి రాజేష్, తహసీల్దార్ శేషఫణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి నాగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, వీఆర్వో తిరుపాల్, పంచాయతీ కార్యదర్శి జగదీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, ఎస్ నాగరాజు, బీ నాగరాజు, సంగాల సర్పంచ్ హనుమంతు ఉన్నారు.

ఓటు హక్కు విలువైనది.


ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్, మండల అధికారులు

కోడుమూరు రూరల్: ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 2, 3 తేదీలలో పోలింగ్ బూత్‌లలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తామని, ఏవైనా అభ్యంతరాలున్నా బీఎల్‌ఓలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ర్యాలీలో స్పెషలాఫీసర్ రంగా లక్ష్మీదేవి, తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాసులు, ఏఓ రవిప్రకాష్, ఎన్నికల డీటీ ప్రవీణ్‌కుమార్, ఈఓఆర్డీ మంజుల, ఏఈ సుజాత పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలి

ఓర్వకల్లు: ఓటరు జాబితాలోని పేర్లను పరిశీలించుకోవాలని తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

కల్లూరు: మండలంలోని గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నేడు,రేపు జరుగుతుందని తహసీల్దార్ టీవీ రమేష్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బూత్ లెవల్ అధికారులు కేంద్రాల దగ్గర అందుబాటులో ఉంటారని అర్హులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

పాణ్యం: మండలంలో పోలింగ్ బూత్‌లలో శని, ఆదివారాల్లో (నేడు, రేపు) ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, కొత్త ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు

గడివేముల: అర్హత కలిగిన వారంతా ఈనెల 9లోపు కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు,రేపు (2,3 తేదీలు) పోలింగ్ బూతుల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బీఎల్‌ఓలకు దరఖాస్తులు అందజేస్తే విచారించి ఓటరుగా నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంట మార్పిడితో ప్రయోజనం


పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు

పాణ్యం: పంటమార్పిడి పద్ధతులు పాటిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహనరావు అన్నారు. శుక్రవారం పాణ్యం, పిన్నాపురం, గోనవరం గ్రామాల్లో పంటకోత ప్రయోగం, వర్షాభావ పరిస్థితుల వలన కలిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. పొలాల వద్ద రైతులతో మాట్లాడారు. ముఖ్యంగా రైతులు పంటల సాగులో పోటీతత్వం తగ్గించాలన్నారు. మొదటగా పొలం శక్తి సామర్థ్యాల గురించి తెలుసుకోవాలన్నారు. ఒకసారి పంట వేసిన రైతులు మరోమారు అదే పంట సాగు చేయకుండా పంటమార్పిడి చేయాలన్నారు. దీని వలన భూమిలో నత్రజని శాతం పెరుగుతుందన్నారు. అలాగే గోనవరం గ్రామంలో కె.రామేశ్వరరెడ్డి పొలంలో పంటకోత ప్రయోగం చేశారు. ఆలమూరు గ్రామంలో ఆర్‌బీకే ను సందర్శించారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రబీలో రైతులు వరి పంట సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి


ఆయుష్మాన్ భారత్ కార్డును అందజేస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య

కల్లూరు/ఓర్వకల్లు: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామగిడ్డయ్య అన్నారు. శుక్రవారం ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి యాపర్లపాడు గ్రామంలో వికసత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ ఆయుష్మాన్ భారత్ యోజన ఆరోగ్య సంరక్షణ హెల్త్ కార్డులను ప్రజలకు అందజేశారు. ఈ కార్డు ద్వారా ఐదు లక్షల విలువ గల వైద్యసేవలను కార్పొరేట్ ఆస్పత్రుల్లో పొందవచ్చునని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ రమణమూర్తి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండలంలో..

మండలంలోని ఓర్వకల్లు, కన్నమడకల గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈఓఆర్డీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాలకు ఎంపీడీఓ శివనాగప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ గౌడు, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాగేశ్వరమ్మ, పెద్ద కాశీం అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం పీఎంజెవై కింద మంజూరైన 18,400 కార్డులను అర్హులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మనోజ్‌కుమార్, డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, వ్యవసాయాధికారి సుధాకర్, హౌసింగ్ ఏఈ రామయ్య, ఎంపీటీసీ సభ్యులు షాకీరున్నిషా, సోమశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పెద్దయ్య, తిక్కలి వెంకటేశ్వర్లు, నాగలింగేశ్వరరెడ్డి, గంగీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో పేదల జీవితాల్లో మార్పు



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు,పర్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఓర్వకల్లు: రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎంపీపీ తిప్పన్న అన్నారు. శుక్రవారం మండలంలోని నన్నూరు-2 సచివాలయ పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు రావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, సర్పంచు బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యులు ఫాతీమాబీ, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్ బాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో సువర్ణపాలన అందాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

- కల్లూరు: మండల పరిధిలోని పర్ల గ్రామంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాలను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, సర్పంచ్ హనుమక్క తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పూర్తి చేయించండి


అధికారులతో సమీక్షిస్తున్న మత్స్యశాఖ డీడీ శ్యామల

సి.బెళగల్: గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని మండల ప్రత్యేకాధికారిణి, జిల్లా మత్స్యశాఖ డీడీ శ్యామల సూచించారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న కాలనీలలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై చర్చించారు. నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్ధిదారులన చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో భాగంగా మండలానికి కేటాయించిన 220 ఇళ్ల నిర్మాణాలను వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేయించాలన్నారు. జగనన్న కాలనీలలోని ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలపై చర్చించారు. ఈనెల 15 నుంచి నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని ఆదేశించారు. మండలానికి మంజూరైన క్రీడా పరికరాలు, క్రీడా మైదానంగా ఎంపికైన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుమంత్, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, ఉపాధిహామి ఏపీఓ లక్ష్మన్న ఉన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి


దివ్యాంగ పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య

కర్నూలు (టౌన్) :దివ్యాంగుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు క్రీడా పోటీలు, ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్, మండల విద్యా శాఖాధికారులు వినోద్, వనజ, విలీన విద్యా సమన్వయకర్త సాయిరాం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

కర్నూలు సిటీ: మండల పరిధిలోని గార్గేయపురం సమీపంలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా అండర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచ్ యేసేపు, డాక్టర్ రెడ్డిపోగు జయరాజ్ తదితరులు శుక్రవారం నేషనల్ హైవే ఆఫీస్ పీజీ గోవర్ధన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. హైవే పనుల వల్ల పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది అవుతుందని, అండర్ బ్రిడ్జ్ నిర్మించి సమస్యను పరిష్కరించాలని హైవే అధికారులను కోరారు. పరిశీలిస్తామని హైవే అధికారులు హామీ ఇచ్చారు.

జగనన్నతోనే సామాజిక అభివృద్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్


వలంటీర్లకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


పులకుర్తిలో కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

కర్నూలు సిటీ: జగనన్నతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. శుక్రవారం గొందిపర్లలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను, సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నింటినీ అమలు చేశామన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా పారదర్శకంగా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే చేరాయన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేసి, పంటల నమోదు, ఎరువుల పంపిణీ, పంట నష్టపరిహారం తదితర సేవలు అందిస్తున్నామన్నారు. స్కూళ్లు, పీహెచ్‌సీలను నాడు-నేడు కింద రూపురేఖలను మార్చామన్నారు. నాలుగున్నరేళ్లలో రాజకీయ నాయకులతో సంబంధం లేకుండా నేరుగా అర్హుల ఖాతాల్లోకి చేరితే తెలుగు దేశం హయాంలో ప్రజలకు కాకుండా వారి పార్టీ నాయకుల ఖాతాల్లో చేరిందన్నారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా గ్రామంలోనే తీసుకునే విధంగా సచివాలయం, ఇతర సేవలను అందించేందుకు వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనురాధ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు డి.వాసు, సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

కోడుమూరు రూరల్: ప్రతి పేదవాడు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పులకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించి నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించడంతో పాటు, 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందిన లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓఆర్డీ మంజుల, స్థానిక నాయకులు సత్యారెడ్డి మధుమోహన్‌రెడ్డి, ఇమ్మానేయులు, లక్ష్మన్న, నాగేంద్ర, బలరాం పాల్గొన్నారు.

జగన్ ప్రజల పక్షం

సి.బెళగల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షమని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముడుమాల గ్రామ సచివాలయంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడారు. వలంటీర్ల ద్వారా పాలనను పారదర్శకంగా సాగిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామన్నారు. అనంతరం సంక్షేమ బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. రోడ్లు, తాగునీటి సదుపాయాలను కల్పించాలని గ్రామస్తులు కోరగా.. పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, నాయకులు జగదీశ్వరరెడ్డి, మద్దిలేటి, బజారి గృహ సారథులు పాల్గొన్నారు.

రబీ పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

సి.బెళగల్: రబీ పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఏఓ మల్లేష్‌కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల పరిధిలో సాగైన పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. వేరుశనగ పంటలో లద్దె పురుగు, శనగపచ్చ పురుగును, మిరప పంటలో నల్లి, ఆకుముడత సమస్యలను గుర్తించి నివారణ పద్ధతులను రైతులకు వివరించారు.